వరంగల్ వాయిస్

www.warangalvoice.net

Evening Daily

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 284 | శుక్రవారం | 24 మే 2024 | పేజీలు : 09 | వెల రూ. 5


## ఘనంగా అన్నమయ్య జయంతి ఉత్సవాలు



9 లో..

# టఫ్ ఫైట్




వివరాలు 2లో..

**హోరాహోరీగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు**

**నాడు మిత్రులు.. నేడు ప్రత్యర్థులు**

**గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల ప్రచారం**

**రంగంలోకి కీలక నేతలు**

**రేపటితో ముగియనున్న ప్రచారం**

గతంలో ఎన్నడూ లేని విధంగా వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. ప్రధాన పార్టీలన్నీ ఎమ్మెల్సీ సీటును ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో ప్రచారం హోరా హోరీగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు వ్యూహాలకు పదును పెట్టడంతో గట్టి పోటీ నెలకొంది. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలిచారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుంచి ఏనుగుల రాకేశ్ రెడ్డి, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డితోపాటు మొత్తం 52మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. అయితే ప్రధాన పార్టీలకు చెందిన ముగ్గురు అభ్యర్థులు గతంలో బీజేపీకి చెందినవారు కావడం గమనార్హం. రేపటితో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో అన్ని పార్టీలకు చెందిన కీలక నేతలంతా శుక్ర, శనివారాలు ఇక్కడమే మకాంవేసి వ్యవహారాలను చక్కబెడుతున్నారు. దీంతో పోటీ నువ్వా.. నేనా అన్నట్లుగా సాగుతోంది. - వరంగల్ వాయిస్, వరంగల్





8లో..

## రాకెట్... రాకేశ్ రెడ్డి

**గెలుపు దిశగా అడుగులు**

పట్టభద్రుల ఆత్మ గౌరవం పెంచుతా | జోరుగా కేటీఆర్ ప్రచారం

9లో



## మార్నింగ్ వాక్‌లో మల్లన్న

వాకర్లను కలుస్తూ ప్రచారం చేసిన తీన్మార్

మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నేతలు

9లో




## నిజాయితీకి మారుపేరు ప్రేమేందర్ రెడ్డి

ఎమ్మెల్సీగా మండలికి పంపితే మనకు గౌరవం

పట్టభద్రులు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

పార్లమెంట్ బోర్డ్ సభ్యుడు డాక్టర్ కోవా లక్ష్మణ్

# టఫ్ ఫైట్



## హెూరాహెూరీగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోరు


## నాడు మిత్రులు.. నేడు ప్రత్యర్థులు

## గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల ప్రచారం

## రంగంలోకి కీలక నేతలు

## రేపటితో ముగియనున్న ప్రచారం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక మూడు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. రేపటితో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో కీలక నేతలంతా ఇక్కడే మకాం వేసి వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో మూడు పార్టీలు వ్యూహాలు రచిస్తూ పట్టభద్రులకు చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు.



2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్ రెడ్డి విజయం సాధించగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్న రెండో స్థానంలో నిలిచారు. సిట్టింగ్ సీటును తిరిగి కైవసం చేసుకోవడం ద్వారా పార్టీ పరువును నిలిపేందుకు బీఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తీవ్రంగా శ్రమిస్తున్నారు. నియోజకవర్గాల వారీగా పట్టభద్రులతో సమావేశాలు నిర్వహిస్తూ రాకేశ్ రెడ్డికి అండగా నిలువాలంటూ కోరుతున్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందంటూ ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలుకు నోచుకోవాలంటే ప్రశ్నించే గొంతుక అయిన రాకేశ్ రెడ్డిని పెద్దల సభకు పంపించాలంటూ సూచిస్తున్నారు.

### బరిలో 52మంది..

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఈనెల 27న జరుగనుంది. కాగా ఈ ఉప ఎన్నికకు మొత్తం 63మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా అందులో 11మంది విత్ డ్రా చేసుకున్నారు. దీంతో మొత్తం 52మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. మూడు ప్రధాన పార్టీలు హెూరాహెూరీగా తలపడడంతో గట్టి పోటీ నెలకొంది. మూడు జిల్లాల ఫట్టభద్రులు డిసైడ్ చేసే ఎన్నిక కావటంతో మూడు పార్టీలకు ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నాయి. ఇక్కడ గెలుపుపై మూడు ప్రధాన పార్టీలకు సవాల్ గా నిలుస్తోంది. దీంతో..ఎన్నికల ఫలితం పైన ఉత్కంఠ పెరుగుతోంది. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగనుంది.

### ఆసక్తికర పోరు..

ఎమ్మెల్సీ ఎన్నికపై ప్రధాన పార్టీలు ప్రత్యేక దృష్టి సారించాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న గెలుపు కోసం ఉమ్మడి జిల్లాల మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీతక్కతోపాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ప్రచారం సాగిస్తున్నారు. పట్టభద్రుల నియోజక వర్గం ఏర్పాడినప్పటినుంచి వరుసగా గెలుస్తూ వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికలోనూ సీటును నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డి గెలుపు కోసం బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రంగంలోకి దిగారు. మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రచారంలో తన మాటలకు పదును పెట్టారు. ఈ సీటును దక్కించుకోవడం ద్వారా ప్రశ్నించే ప్రతిపక్షంగా తాము పనిచేస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ నేత ఈటెల రాజేందర్ శ్రమిస్తున్నారు. గ్రాడ్యుయేట్స్‌ను తమ వైపు తిప్పుకునేందుకు చమటోడుస్తున్నారు. ప్రత్యర్థులకంటే మెరుగ్గా పోరాడి మొదటి ప్రాధాన్యం ఓట్లు సాధించాలనే పట్టుదలతో బీజేపీ నాయకులు ప్రచారం సాగిస్తున్నారు.

### నాటి మిత్రులే..

వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీకి కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీ నుంచి పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులు గతంలో భారతీయ జనతా పార్టీకి చెందిన వారే కావడం గమనార్హం. జర్నలిస్టుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన తీన్మార్ మల్లన్న 2015లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం హుజూర్ నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికతో పాటు 2021 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం 20121లోనే బీజేపీలో చేరిన మల్లన్న 2023లో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. బీఆర్ ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ బరిలో నిలిచిన ఏనుగుల రాకేశ్ రెడ్డి 2013లో చేరి బీజేవైఎంలో పలు పదవులతోపాటు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకంటూ ప్రత్యేక భూమిక నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఆశించిన రాకేశ్ రెడ్డికి పార్టీలో నిరాశ ఎదురుకావడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ ఎస్ లో చేరారు. బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మొదటి నుంచి అదే పార్టీలో కొనసాగుతూ అనేక పదవులను సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.

# ఒకే దేశం, ఒకే సంస్కృతి నినాదమే మోసపూరితం

## సామాజిక విశ్లేషకులు బొజ్జా బిక్షమయ్య

## ప్రెస్ క్లబ్‌లో భారత రాజ్యాంగ పరిరక్షణ సదస్సు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఒకే దేశం, ఒకే మతం, ఒకే సంస్కృతి అన్న నినాదమే మోసపూరితమని, ఈ దేశంలో బౌద్ధ స్రవంతికి, మనువాద స్రవంతికి ఘర్షణ ఎన్నో ఏళ్లుగా జరుగుతూనే ఉన్నదని సామాజిక విశ్లేషకులు బొజ్జా బిక్షమయ్య అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఇంటలెక్చువల్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సుకు ప్రధానవక్తగా బిక్షమయ్య విచ్చేసి ప్రసంగించారు.

ఫోరమ్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.ఎర్రగట్టు స్వామి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్య అథితిగా స్థానిక శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొజ్జా బిక్షమయ్య మాట్లాడుతూ మనువాద బ్రాహ్మణీయ భావజాలమునుంచి పుట్టొకొచ్చిన ప్రజా ప్రతినిధులతోనే భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. వాళ్లకు సోషలిజం, సెక్యులరిజం, ప్రజస్వామ్యం అంటే అసలే గిట్టదని, అందుకే ఆ పదాలను తొలిగించాలని చూస్తున్నారని ఆరోపించారు. సూద్ర, అతి సూద్రలకు, వెనుకబడిన మైనారిటీలకు రిజర్వేషన్స్ ఉండద్దని కుట్ర పన్నుతున్నారన్నారు. దీని కోసం మతోన్మాద రాజకీయాలు చేస్తున్నారన్నారు. దీన్ని ప్రజలంతా గమనించాలని, మార్క్స వాద, అంబేద్కర్ వాద మైత్రితోనే ఈ దేశంలో రాజ్యాంగం పరిరక్షించబడుతదన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లకు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి, తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ వెంకట్ నారాయణ, సామాజిక ఉద్యమకారుని ప్రీతి దయాళ్, భారత్ బచావో హనుమకొండ చైర్మన్ రామబ్రహ్మాం, ప్రొఫెసర్ వీరన్న, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎం.వెంగల్ రెడ్డి, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ రియాజ్, లాల్-నీల్ మైత్రి వేదిక రాష్ట్ర బాధ్యులు డాక్టర్ మార్క శంకర్ నారాయణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బర్ల ప్రవీణ్, ప్రొఫెసర్ వడ్డే రవీందర్, కాంగ్రెస్ నాయకుడు కత్తి వెంకటస్వామి, దరువు ఎల్లన్న, భాస్కర్, బాదావత్ రాజు, విద్యార్థి జానకి రామ్, రాజా మహమ్మద్ తదితరులు ప్రసింగించగా అరసం రాష్ట్ర అధ్యక్షుడు పల్లేరు వీరాస్వామి, నిధి, బొమ్మల అంబేద్కర్, కొమ్ము సురేందర్, చాప బాబు, శ్రీమన్నారాయణ, పెన్షనర్ల సంఘం నాయకుడు, అవయవ దాత సంఘం కరేటి శంకర్ రావు, సురేష్, పృత్వి రాజు, బాలకుమార్, యూనివర్సిటీ విద్యార్థులు గణేష్, శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# టీసీఏ ఆధ్వర్యంలో రంజి ట్రోఫీ

## క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో ఈ సంవత్సరం రంజి ట్రోఫీ ఆడించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ తెలిపారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడతు తెలంగాణ జిల్లాల్లో టీసీఏను సంప్రదించకుండా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ఎలాంటి చర్యలకు ఉపక్రమించినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎండల లక్ష్మీనారాయణ హెచ్చరించారు. హైదరాబాద్ మినహా గ్రామీణ ప్రాంతంలో క్రికెట్ అభివృద్ధికి టీసీఏ పాటుపడుతుందన్నారు. అయితే టీసీఏకు బీసీసీఐ గుర్తింపు ఇచ్చేదుండగా హెచ్ సీఏ అడ్డుపడుతోందని ఆరోపించారు. హెచ్ సీఏకు తెలంగాణ జిల్లాల్లో పర్యటించే నైతిక హక్కు, చట్టపరమైన అధికారం లేదని టీసీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి పేర్కొన్నారు. ఈ పత్రిక సమావేశంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి జయపాల్, సమీర్, నవరసం, ఆదిత్య, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు, నిరుద్యోగ యువతీ, యువకులు మొదటి ప్రాధాన్యత ఓటే వేసి ఆదరించాలని అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత పానుగంటి విష్ణువర్ధన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలోని సామాన్య ప్రజల పక్షాన నిలబడుతూ అందరికీ సమన్యాయం దక్కాలని ఉద్దేశంతో జర్నలిస్టు వృత్తిలో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తి అని అన్నారు .

## కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** కాంగ్రెస్ పార్టీ బలపరచిన వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని ఆకాంక్షిస్తూ, పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పరకాల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి వొడితల ప్రణవ్ నేతృత్వంలో ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణంలోని 46, 47, 53, 59 పోలింగ్ బూతుల పరిధిలోని పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కరపత్రం చూపిస్తూ ప్రచారం నిర్వహించిన పట్టణ ఇంచార్జి మాదన్నపేట సర్పంచ్ గుండపు చరణ్ పటేల్, డాక్టర్ మడికొండ శ్రీను, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సమన్వయ కమిటీ సభ్యులు పావుశెట్టి వెంకన్న, రంజాన్ అలీ, కొక్కిరాల స్వాతి తిరుపతి రావు, ఎండీ అలీ, మచ్చ సుమన్, గోవిందు సురేష్, రవీందర్, పసుల శ్రీను, చందుపట్ల రాజి రెడ్డి, దిలీప్, కందుకూరి విద్యాసాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ కమిటీ భాద్యులు, మహిళలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కే కాదు.. మన బాధ్యత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓటు హక్కే కాదు మన బాధ్యత కూడా అని ప్రముఖ సామాజికవేత్త ఓటర్ చైతన్య పోరాట యోధుడు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 27 సోమవారం జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలలో ఓటరుగా నమోదైన వారు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని ఓటు గౌరవాన్ని పెంచాలని ఆయన అన్నారు. ఎన్నికల గుర్తింపు కార్డులో ఉన్న ఎపిక్ నెంబర్ ద్వారా పోలింగ్ కేంద్రాన్ని తెలుసుకోవచ్చుని, ఈవీఎంలు ఈ ఎన్నికలలో ఉండవని, బ్యాలెట్ పేపర్ ద్వారానే మన ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ అధికారి ఇచ్చే బ్యాలెట్ పేపర్, వారిచ్చే పెన్ ద్వారానే ప్రాధాన్యత క్రమంలో ఓటు హక్కు వినియోగించుకొనవలసి ఉంటుందని వారు పేర్కొన్నారు. ఓటు వేసే విధానంలో ఏవైనా సందేహాలు ఉంటే అక్కడ బాధ్యతలు నిర్వహించే అధికారిని అడిగి తెలుసుకోవాలని పట్టభద్ర ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ హసన్ పర్తి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. హసన్ పర్తి మండలంలోని హరిచంద్ర నాయక్ తండా, అర్వపెల్లి, కొత్తపెల్లి, గ్రామంలో పర్యటించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పర్యవేక్షించి అర్వపల్లిలో పల్లె పచ్చదనం నర్సరీ ప్లాంటును అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం బైరాన్ పెల్లిలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టు కేంద్రాన్ని సందర్శించి పాఠశాలలు ప్రారంభం కంటే ముందే యూనిఫామ్స్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఓ విద్యాలత, డీఆర్డీఓ నాగ పద్మజ, డీసీపీ శ్రీధర్, ఎండీఓ ప్రవీణ్ కుమార్, ఎమ్మార్వో చల్లా ప్రసాద్, ఎంపీడీవో రవిబాబు, ఏపీఓ విజయలక్ష్మి, విజయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** భారత రాష్ట్ర సమితి పార్టీ నుంచి వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని న్యాయవాదుల సంఘం గ్రాడ్యుయేట్స్ కు విజ్ఞప్తి చేస్తుందని న్యాయవాదుల సంఘం రాష్ట్ర నాయకులు, భారత రాష్ట్ర సమితి, రాష్ట్ర సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు తాళ్లపల్లి జనార్దన్ గౌడ్, బీఆర్ఎస్ లీగల్ సేల్ అధ్యక్షుడు గుర్రాల వినోద్ కుమార్, జనరల్ సెక్రెటరీ శివరాజ్ కుమార్ ప్రెస్ క్లబ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 34 నియోజకవర్గాల్లో పట్టభద్రులు ఆచితూచి ఎంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఆరు నెలలలో ప్రజల వ్యతిరేకతను చూరగొందని ఈ సందర్భంగా తెలిపారు. రేవంత్ ప్రభుత్వంలో అందరికీ అన్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కేంద్ర పార్టీలైన కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతా పార్టీలు విఫలం అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా 420 హామీలలో ఒకే ఒకటి ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏది కూడా నెరవేరలేదన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రశ్నించే గొంతు అయిన యువ నాయకుడు రాకేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ బీఆర్ఎస్ లీగల్ సెల్ సంఘం డిమాండ్ చేస్తుంది. మెజారిటీ లక్ష్యంగా గ్రాడ్యుయేట్స్ పనిచేయాలని న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి చేసింది. బిట్స్ పిలానీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విదేశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి అక్కడే ఉన్నత కంపెనీలో ఉద్యోగం సంపాదించి, తన రాష్ట్రానికి, జిల్లాకు, తన గ్రామానికి సేవ చేయాలనే సంకల్పంతో ఇక్కడికి విచ్చేసి అనేక సేవా కార్యక్రమాలు చేసినటువంటి వ్యక్తి, ఉన్నత విద్యావంతుడు, మేధావి అయిన వ్యక్తికి పట్టభద్రులంతా పట్టం కట్టాలని అన్నారు. ఇందులో పార్టీ ఇంచార్జి నారదాసు లక్ష్మణ్, రంజిత్, వసంత్, ఉపాధ్యక్షులు శ్రీరామ్, కిరణ్ కుమార్, వేణు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి మోడీని గెలిపించాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** దేశ రక్షణ, సమగ్రత కోసం బీజేపీ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటిప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెడవెల్లి రాజవర్ధన్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నికలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయని, నేటికి ప్రధాని అభ్యర్థి ఎవరో చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ ఉందన్నారు. ప్రధాని మోడీ వరంగల్‌కు రైల్వే కోచ్‌ను మంజూరు చేసి దాని నిర్మాణం కోసం రూ.800 కేటాయించారని చెప్పారు. గిరిజన యూనివర్శిటీతో పాటు రామగుండంలో ఎరువుల కార్మాగారాన్ని పునఃప్రారంభించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిందని చెప్పారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500 ఇస్తామని నేటికి అమలు చేయలేదని ఆరోపించారు. నిరుద్యోగులు ఇప్పటికైన ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, యాప సీతయ్య, బోయినపల్లి లక్ష్మణ్‌రావు, మొసంగి మురళి, ఆకుల శ్రీనివాస్, ధర్మారపు వెంకన్న, పైండ్ల శ్రీనివాస్, రామడుగు వెంకటాచారి పాల్గొన్నారు.

## గోవా ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్‌లో ఎండీ ఇర్ఫాన్‌కు గోల్డ్, సిల్వర్ మెడల్స్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యూనివర్సల్ 369 షోటో కాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా గోవా ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ చాంపియన్ షిప్ కరాటే పోటీలు రెండు రోజుల పాటు ఘనంగా అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్ తల్వార్ పాల్గొని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలలో నేపాల్, కువైట్, సౌత్ ఆఫ్రికా, జపాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, కెనడా, ఇరాక్, ఫ్రాన్స్, ఇండోనేషియా, యుగాండా యూఏఈ తదితర సుమారు 16 దేశాల నుంచి 3,000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో వరంగల్ బీఎంఆర్ అకాడమీ విద్యార్థి "ఎండీ ఇర్ఫాన్" కుమిటి విభాగంలో బంగారు పతకం, వ్యక్తిగత కటా పోటీలో సిల్వర్ మెడల్ సాధించి తన సత్తా చాటాడు. గోల్డ్ సిల్వర్ మెడల్స్ సాధించిన ఇర్ఫాన్ కు అకాడమీ ప్రెసిడెంట్ బండారి సంతోష్ కార్యదర్శి కర్ర వెంకటేష్ కుంగ్ ఫు మార్షల్ ఆర్ట్స్ ఫౌండర్ గ్రాండ్ మాస్టర్ సదానందం, గోల్డెన్ కిడ్స్ స్కూల్ కరస్పాండెంట్ సుజాత, ప్రిన్సిపాల్ మాధవి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

# శుక్రవారం డ్రై డే విధానం పాటించాలి

## డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి బాయి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ప్రజలకు ప్రతి శుక్రవారం డ్రై డే విధానం పాటించేలా అవగాహన కలిగించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలంలోని మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామాన్ని డీఎంహెచ్ఓ కళావతి బాయి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాలు నిర్వహించాలని, స్టానిక గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి మురుగు గుంతలను పూడ్చివేయాలని, నీరు ఎక్కువగా నిల్వవున్న కుంటలలో ఆయిల్ బాల్స్ కానీ, కిరసనాయిల్ వేయాలన్నారు. కొబ్బరి బొండాలు, పాడై పోయిన టైర్లు, మొదలగువాటిని ఇంటి చుట్టూ ప్రక్కల ఉంచకుండా చూడాలఅన్నారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్తపూతలు తీయాలని, రానున్న వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా చూసుకోవడానికి ముందస్తు ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కేంద్రం పరిధిలో సి సెక్షన్ కాన్పులు ఎక్కువగా అవుతున్నట్లు గుర్తించి సి సెక్షన్ కాన్పులను తగ్గించుట కోసం వైద్య, ఆరోగ్య సిబ్బంది తల్లుల సమావేశంలో గర్భిణీ స్త్రీలకు, వారి బంధువులకు సాధారణ ప్రసవాల వలన చేకూరే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న వర్షాకాలం సీజన్ లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రతి గర్భిణి స్త్రీని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కోసం ప్రోత్సహించాలని అన్నారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగకుండా చూడాలని, ఆరోగ్య కేంద్ర పరిధిలో జరుగుతున్న గర్భస్రావాల పైన నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ సుధీర్ కుమార్, జిల్లా ఉప మాస్ మీడియా అధికారి కొప్పుప్రసాద్, ఎంపీహెచ్ఈఓ తోట శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల మార్గదర్శకుడు గిరి ప్రసాద్ ఆశయాలను కొనసాగిద్దాం

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కమ్యూనిస్టుల మార్గదర్శకులు నల్లమల గిరి ప్రసాద్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో గిరి ప్రసాద్ 27వ వర్ధంతిని సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దళ నాయకులుగా పనిచేసిన గిరి ప్రసాద్ గిరిజనులను సమీకరించి జమీందార్లు, రజాకార్లు, రజాకార్ల స్వాధీనంలో ఉన్న వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచారన్నారు. అనేక కేసులను, నిర్భందాలను ఎదుర్కొని జైలు జీవితం అనుభవించిన గిరి ప్రసాద్ భారత కమ్యూనిస్టు పార్టీలో కీలక నాయకుడిగా ఎదిగి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై, పాలకుల విధానాలపై పోరాటాలు నిర్వహించి కమ్యూనిస్టుల మార్గదర్శకులుగా నిలిచారన్నారు. గిరి ప్రసాద్ ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మునిగాల భిక్షపతి, వేల్పుల సారంగపాణి, నేదునూరి రాజమౌళి, మాలోతు శంకర్, ఏశబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, పూర్ణ చందర్, ఎర్ర నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులంతా ప్రతిభకు పట్టం కట్టాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి నివాసంలో పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ డిప్యూటీ మేయర్ హరి శంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరిశంకర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అర్హుడైన రాకేష్ రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ విద్యావంతుడు, బిట్స్ పిలానీలో గోల్డ్ మెడల్ సాధించిన మేధావి మన ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి అని తెలిపారు. పుట్టిన ఓరుగల్లు నేల రుణం తీసుకోవడానికి విదేశాలలో లక్షల జీతాన్ని వదిలేసి వచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. అధికారంలో ఉండే మౌనంగా ఉండే నాయకుడు కాకుండా ప్రతిపక్షంలో ఉండే ప్రశ్నించే నాయకుడు మన రాకేష్ రెడ్డి అని తెలిపారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రావాలన్నా నిరుద్యోగులు ఎదుర్కొంటే సమస్యలపై పోరాడే ఏకైక వ్యక్తి రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పట్టభద్రులంతా ప్రతిభకు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, ఉపాధ్యక్షులు శోభన్ బాబు, మోడెమ్ ప్రవీణ్, సాయి సింగ్, రామస్వామి, ఆడెపు భిక్షపతి, కొండరాజు, రవీందర్, దస్తగిరి, మాటేటి శ్యామ్, రేణుక, అక్రమ్, మహేష్, చింత వేణు, పొగాకు చిరంజీవి, కొండ సురేష్, వంశీ, సతీష్, మెరుగు శ్రీధర్, తిరుమలయ్య, గ్రాడ్యుయేట్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకశిలా స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివ నగర్ లో సీబీఎస్ఈకి అనుమతి లేకున్నా సీబీఎస్ఈ బోర్డు తగిలించుకొని విద్యార్థులకు మోసం చేస్తున్న ఏకశిలా స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ బీ డిమాండ్ చేసింది. ఏకశిలా ఈ టెక్నో స్కూల్ కు సీబీఎస్ఈ బోర్డు నుంచి ఎలాంటి అనుమతి లేకున్నా విద్యార్థులకు మోసం చేస్తూ లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తూ సీబీఎస్ఈ పేరుతో ఏకశిలా యాజమాన్యం మోసం చేస్తుందని ఏఐఎస్ బీ ఉమ్మడి జిల్లా నాయకులు మోహన్ ఆరోపించారు. శుక్రవారం ఏఐఎస్ బీబ బృందం వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ బీ నాయకులు మాట్లాడుతూ సీబీఎస్ఈ బోర్డు నుంచి శివనగర్ ప్రాంతంలో ఉన్న ఏకశిల ఈ టెక్నో స్కూల్ కు ఎటువంటి అనుమతి లేకుండా ఏకశిలా యాజమాన్యం సీబీఎస్ఈ బోర్డు తగిలించుకుంటూ విద్యార్థుల నుంచి లక్షల రూపాయల వసూలు చేస్తూ మోసం చేస్తుందని వారు వినతిపత్రంలో తెలిపారు. తక్షణమే శివనగర్ లో ఉన్నటువంటి ఏకశిలా స్కూల్ బ్రాంచ్ ను సీజ్ చేస్తూ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు జిల్లా విద్యాశాఖ అధికారికి వాసంతిని కోరారు. ఏకశిల యాజమాన్యం మోసాన్ని సీబీఎస్ఈ బోర్డు దృష్టికి తీసుకు వెళ్తామని వారు అన్నారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రవీణ్, వినయ్, సతీష్ తదితరులు ఉన్నారు.

# లైబ్రరీలో యూత్ కాంగ్రెస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పట్టభద్రుల ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం 11వ డివిజన్ లో ఉన్న వరంగల్ రీజినల్ లైబ్రరీలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నిరుద్యోగుల ఉద్యమకారులను అందరిని తీన్మార్ మల్లన్న ఓటు వేసి చట్టసభలకు పంపాలని కోరారు. ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని లైబ్రరీలో ఉన్న విద్యార్థులను నిరుద్యోగులను కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీక్, 11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాన్నారపు సంగీత్,11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ లక్ష్మి సురేందర్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ, వినయ్ కుమార్, గోవిందు, శ్వేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మమ్మద్, సమద్ భాయ్, గన్నారపు కమల్ కుమార్, గద్దల శివప్రసాద్, గోల్కొండ సాంబయ్య, ఇసంపెల్లి క్రాంతి, రమేష్, పవన్, మహేష్, అభినయ్, సతీష్, డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

## ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణలో ఉమ్మడి నల్గొండ- వరంగల్- ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం పట్టభద్రులను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మాత్రమే కాకుండా, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని అనిల్ గుర్తుచేశారు. నేడు ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఓటర్లంతా విజ్ఞతతో అలోచించి ప్రజలపక్షాన ప్రశ్నించే బీఆర్ఎస్ గొంతుకు మద్దతుగా నిలిస్తే కేవలం పట్టభద్రుల సమస్యల కోసమే కాకుండా యావత్ తెలంగాణ ప్రజలకు అండగా ఉండి పోరాడుతారని కాబట్టి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు. ప్రపంచవ్యాప్త ఎన్నారైలంతా బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రులను కోరారు.

# మచ్చలేని వ్యక్తి ఏనుగుల రాకేష్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 27న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. 24న బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ మరుపల్ల రవి ఓటు కలిగిన పట్టభద్రుల ఇండ్లకు వెళ్లి విద్యావేత్త, నిస్వార్థపరులు సమస్యల పట్ల అవగాహన కలిగిన వ్యక్తి మచ్చలేని ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేయాలని ఆయన కోరారు. నేటి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు ప్రకటించడం వలన ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, వారు ప్రకటించిన హామీలలో ప్రజలకు ఉపయోగపడు ఏ ఒక్క హామీ అమలుగానందున నేటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీత్కరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, కార్యదర్శి వనం కుమార్, నాయకులు కోరే కృష్ణ, అంకం దేవానంద్, మరుపల్ల గౌతమ్, కళ్యాణపు వెంకటేశ్వర్లు, గజ్జి సాంబయ్య, శెట్టి మోహన్, చీర రమేష్, సాదుల రంజిత్, పసునూరి రమేష్, గోనె మధు, ఎండీ ఫరీద్, బౌరిశెట్టి లలిత, క్యాతం రాజేందర్, భౌరిశెట్టి సదానందం, నామాల రాజు ఉన్నారు. డివిజన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి, కరీంనగర్ మహానగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ హరిశంకర్ డివిజన్‌లో జరుగుతున్న ఎన్నికల ప్రచారాన్ని పరిశీలించారు.

# వృద్ధులకు సంచార వాహన వైద్య సేవలు




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొబైల్ మెడికేర్ యూనిట్, హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హసన్‌పర్తి మండలం భీమారంలోని లార్డ్ అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య సేవల ఆరోగ్య శిబిరం హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డిల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు ద్వారా బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో నారగోయినా నరేష్ గౌడ్, రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్ రావు, డా.మొహమ్మద్ తాహెర్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఉపేందర్, అనిల్, నర్సింహా చారి, పోశాలు, వృద్ధులు పాల్గొన్నారు.

# అశోక్ కుమార్‌కే బీఎస్పీ మద్దతు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 27న జరగబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన నాయకుడు అశోక్ కుమార్ పాలకూరికి రాష్ట్ర బీఎస్పీ పార్టీ మద్దతు ప్రకటించినందున వారి గెలుపు కోసం బీఎస్పీ నాయకులు పనిచేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గుండాల మదన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. వరంగల్ కాశిబుగ్గ బీఎస్పి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో డాక్టర్ గుండాల మదన్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత కోసం అహర్నిశలు పోరాటాలు చేసిన, జైలు జీవితం గడిపిన అశోక్ కుమార్ కు బీఎస్పీ పార్టీ మద్దతు తెలపడం శుభసూచకమన్నారు. అశోక్ కుమార్ సీరియల్ నం.18లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మేధావులైన పట్టభద్రులు ,ఉద్యోగులు, నిరుద్యోగులు గెలపించాలని కోరారు. ఈ సమావేశంలో తూర్పు నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు జన్ను అనిల్, వర్ధన్నపేట అధ్యక్షుడు చింత సామెల్, డివిజన్ అధ్యక్షులు మహేందర్, శ్రీకాంత్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై ఎమ్మెల్యే జీఎస్సాఆర్ ఫైర్

### ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా పనిచేస్తే ఊరుకునేది లేదు

### కొత్తపల్లిగోరి, రేగొండ సబ్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ



**వరంగల్ వాయిస్, రేగొండ :** విద్యుత్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా పనిచేస్తే ఊరుకునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం విద్యుత్ అందిస్తుందని, విద్యుత్ అధికారులు కారణాలు లేకుండా గంటల కొద్ది కరెంట్ కట్ చేయడంపై భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కొత్తపల్లిగోరి, రేగొండ మండల కేంద్రాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి విజిట్ చేశారు. అనంతరం సబ్ స్టేషన్లలో ఉన్న లాగ్ బుక్స్ ను తనిఖీ చేయగా, రేగొండ సబ్ స్టేషన్ లో లాక్ బుక్ లో మే 22న వైట్ నర్ పెట్టి దిద్దినట్లు ఉండగా, ఎందుకిలా చేశారని ఏఈ, ఆపరేటర్లను అడగ్గా వారు సరైన సమాధానం చెప్పలేదు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మీడియాతో మాట్లాడుతూ విద్యుత్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు వచ్చేలా పనిచేస్తే ఊరుకునేది లేదన్నారు. ఒకవైపు ప్రభుత్వం నిరంతర విద్యుత్ ను అందిస్తుంటే గ్రామాలకు సమాచారం లేకుండా గంటల తరబడి విద్యుత్ నిలుపుదల ఏంటని ఏఈ కనకయ్యను ఎమ్మెల్యే ప్రశ్నించగా, తనకు తెలియదని సమాధానమిచ్చారు. దీంతో, ఏఈ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనరావుపేట ఫీడర్ల లో సుమారు 11 గంటల పాటు కరెంట్ సరఫరా నిలుపుదల చేయడంతో లైన్ మెన్, ఆపరేటర్ పై ఎమ్మెల్యే ఫైరయ్యారు. విద్యుత్ అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. సరిగా పని చేయని అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు, గోటూజు కిష్టయ్య, మోడెం ఉమేష్ గౌడ్, గండి తిరుపతి గౌడ్, ఎంపీటీసీ మైస సుమలత భిక్షపతి, తదితరుల పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు విసారపు శ్రీపాల్ రెడ్డి కోరారు. వరంగల్- ఖమ్మం-నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని సాయి సందీపిని ఓకేషనల్ కాలేజీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను వారు కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల ఉపెందర్ ప్రజాపతి, కొంపెల్లి సురేందర్ రెడ్డి, దుగుంట్ల వెంకన్న, ఉప్పలయ్య, రాంచంద్రు, కమలాకర్, వెంకన్న, కొమ్ము అనిల్, రమేష్, సంతు, కాలేజీ అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## డీకే అరుణకు స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు



**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో భాగంగా వరంగల్ నగరానికి కి విచ్చేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యకురాలు డీకే అరుణకు వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో మడికొండ బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కొలిపాక కుమార్ బాబు, బొల్లికొండ వినోద్, రాజన్ బాబు, దువ్వ నవీన్, స్థానిక బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వరంగల్ వాయిస్, మరిపెడ :** మండలంలోని గిరిపురం, తానంచెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని మరిపెడ సబ్ డివిజన్ ఏడీఈ లోక్ నాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెద్ద నాగరం 132 సబ్ స్టేషన్ మరమ్మతులతో పాటు గిరిపురం, తానంచెర్ల సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేపట్టనున్నారని పేర్కొన్నారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది కాబట్టి, ఆయా గ్రామాల లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# అధిక ధరలకు విత్తనాలు అమ్మితే చర్యలు తీసుకోవాలి

### రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** విత్తనాలు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు విత్తనాలు షాప్ ల వద్ద బార్లు తీరుతున్నారు. దీంతో షాప్ యజమానులు ఇష్టారీతిన ఎక్కువ ధరలకు విత్తనాలు విక్రయిస్తున్నా వ్యవసాయ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వరంగల్ జిల్లా డీఆర్ఓ శ్రీనివాసులు ను కలిసి అగ్రికల్చర్ వాళ్లు పర్యవేక్షణ చేయడం లేదని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్, సోమ రామ్మూర్తి సంఘ సలహాదారులు మాట్లాడుతూ 1993 సంవత్సరం కాలం నుంచి డాంకల్ ప్రతిపాదన అనే పేరుతో బహుళ జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేస్తూ రైతులకు దిగుబడులు పెరుగుతాయని పాలకులు చెబుతూ వస్తున్నారు. కానీ ఆ కాలంలో విత్తనాలు ఎలాంటి కల్తీ లేకుండా తమ విత్తనాన్ని తామే తయారు చేసుకునే విధంగా ఉండేవి. రైతులు బహుళ జాతి కంపెనీల విత్తనాలను భారతదేశంలో దిగుమతి చేయడంతో రైతులు ఆ కంపెనీల విత్తనాలను కొనవలసి పరిస్థితి వచ్చింది. దీంతో కొంతమంది షాపులో యజమానులు నకిలీ విత్తనాలు తయారు చేస్తూ రైతులకు విక్రయిస్తున్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడంతో ఏవీ మంచివో ఏవీ నకిలీవో తెలియని అయోమయ పరిస్థితిలో రైతులు ఉంటున్నారు. వరంగల్ జిల్లాలోని అనేక విత్తనాల షాపు యజమానులు విత్తనాలు దొరకవనే నెపంతో రైతు దగ్గర అడ్వాన్సులు కట్టించుకునే విధంగా షాపు యజమానులు ప్రయత్నిస్తున్నారు. అంతే కాకుండా, మార్కెట్లో రైతు అడిగిన విత్తనాలే లేవని చెబుతూ కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు అమ్ముకునే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇలా ఎక్కువ ధరకు విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వ అధికారులను ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కోరింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధనకార్యదర్శి ఓదెల రాజయ్య, ఊరటి హంసల్ రెడ్డి, నల్ల విజేందర్ రెడ్డి, సిరుల రవీందర్, మొకిడే పేరయ్య, తదితరుల పాల్గొన్నారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధి డీబీఎఫ్

### డీబీఎఫ్ రాష్ట్ర మహాసభలకు తరలి రావాలి




**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** సమాజంలో వివక్షతకు గురవుతున్న దళిత, పీడిత, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ వారి తరఫున ప్రశ్నించే ప్రజా గొంతుకగా దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) నిలుస్తుందని, ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలందించే సంక్షేమ ఫలాలు కింది స్థాయి కులాలకు అంద విధంగా వారధిగా డీబీఎఫ్ పనిచేస్తుందని, దళిత బహుజన ఫ్రంట్(డీబీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్, రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ అన్నారు. శుక్రవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో ఈనెల 30న జరిగే డీబీఎఫ్ రాష్ట్ర నాలుగవ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1985లో కారంచేడు, 1991లో చుండూరులో దళితుల మీద జరిగిన అమానవీయమైన ఊచకోతల అనంతరం 1995 వ సంవత్సరంలో దళిత బహుజనల పక్షాన పోరాడడానికి సమాజంలో ఒక బలమైన సంఘంగా డీబీఎఫ్ కొరివి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పురుడు పోసుకుందన్నారు. నాటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ వర్గాలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద తెలంగాణ రాష్ట్రంలో పి.శంకర్ నేతృత్వంలో డీబీఎఫ్ భూమి, ఉపాధి హామీ, సంక్షేమ హాస్టల్, ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ, దళితుల స్థితి గతులపై, దళిత గిరిజన అనేక సమస్యలపై, దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ అలుపెరుగని పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డీబీఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకుంటున్నదని, ఈ మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, కార్యదర్శి చుంచు నరేష్, రాష్ట్ర మహిళ కార్యదర్శి బొర్ర సంపూర్ణ, జిల్లా మహిళ కార్యదర్శి మేకల అనిత, నాయకులు ప్రభాకర్, పోలేపాక మల్లేశం, రాజు, శ్రీకర్, సుమన్, కృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15లోపు రైతు రుణమాఫీ అసాధ్యం

### బీజేపీ నేత ఈటల రాజేందర్



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం ఫంక్షన్ హాల్ లో పాలకుర్తి నియోజకవర్గం స్థాయి వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, బీజేపీ నేత ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఆగస్టు 15 లోపల రుణమాఫీ చేయడం అసాధ్యమన్నారు. ఇంత తక్కువ కాలంలో ప్రజల చేత చీత్కరింపబడిన ప్రభుత్వం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదేని మండిపడ్డారు. ఆర్ఆర్ టాక్స్ పేరుతో తెలంగాణలో డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి తరలిస్తుందని సాక్షాత్తు మోడీ, అమిత్ షా నే తెలిపారు. తెలంగాణలో నిరుద్యోగులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రూ.4000 నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేశాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. నిరుపేదలకు వైద్యం ఖర్చులు పెట్టలేని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు.

## మడికొండలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి ప్రచారం



**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి శుక్రవారం మడికొండ 46వ డివిజన్ లోని 81వ బూత్ మెట్టు రామన్న కాలనీలో స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రులను కలిసి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అనంతరం మడికొండలోని స్వయంబు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అమరేందర్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ ప్రభారి ఎడ్ల అశోక్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మునిగాల సరోజన కర్ణాకర్, తౌటిరెడ్డి రవీందర్ రెడ్డి, పోనుగోటి వెంకటరావు, గడ్డం మహేందర్, వినోద్, ధనుంజయ్, నవీన్, మట్టేపేల్లి హేమంత్ కుమార్, స్థానిక బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు జూన్ 10లోగా పూర్తి కావాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**వరంగల్ వాయిస్, నర్సంపేట :** అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి, సుందరీకరణ పనులు జూన్ 10లోగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రావీణ్య ఆదేశించారు. శుక్రవారం నర్సంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి నాణ్యతతో నిర్దిష్ట గడువులోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామంలోని మహేశ్వరి పరమేశ్వరి సహకార పరపతి సంఘంచే తయారు చేస్తున్న ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి దుస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా టీఎల్ఎఫ్ లు నిర్వహిస్తున్న రికార్డులను, సైజుల వారీగా దుస్తుల ఆర్డర్ తీసుకున్న, ఏకరూప దుస్తులను తయారుచేసి అందించిన వివరాలను పరిశీలించారు. ఇప్పటికే మహిళ సంఘాల ద్వారా 50 శాతం ఏకరూప దుస్తులను కుట్టించి సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అందించడం జరిగిందని, జూన్ 10లోగా మొత్తం ఏకరూప దుస్తులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ రేవంత్ చంద్ర, ఆర్డీఓ కౌసల్య దేవి, మండల నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్ట్



**వరంగల్ వాయిస్, దామెర :** దామెర పోలీస్ స్టేషన్ పరిధి నడికూడ మండలం రామకృష్ణాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దామెర ఎస్ఐ కొంక అశోక్ తన సిబ్బందితో వెళ్లి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకోగా ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. ఆ ఏడుగురు వ్యక్తుల నుంచి రూ. 50,360 నగదు, పేక ముక్కలు, ఐదు మోటార్ సైకిల్స్, ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కొంక అశోక్ తెలిపారు.

# జిల్లాలో 144 సెక్షన్ విధిస్తూ ఉత్తర్వులు



**వరంగల్ వాయిస్, ములుగు :** వరంగల్– ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా పరిధిలో శాంతి కాపాడటం కోసం మరియు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సంఘటనలను నివారించడానికి , ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహించడం కోసం , వరంగల్ - ఖమ్మం – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల దృష్ట్యా 25 సాయంత్రం 4.00 గంటల నుంచి 27 సాయంత్రం 4.00 గంటల వరకు ములుగు జిల్లా వ్యాప్తంగా ఐదుగురు (5) కంటే ఎక్కువ మంది వ్యక్తుల సమావేశాన్ని నిషేధించడం జరిగిందని తెలిపారు. 144 సెక్షన్ అమలులో ఉన్న సమయంలో చట్టవిరుద్ధమైన సమావేశాలపై పూర్తి నిషేధం, బహిరంగ సభల నిర్వహణపై నిషేధం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ లలో మూడు సంవత్సరాల ఇంజినీరింగ్ కోర్సులతో పాటు, వ్యవసాయ డిప్లొమా, వెటరినరీ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 గంటల వరకు నిర్వహించిన పాలిసెట్-24 ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు మహబూబాబాద్ పట్టణంలో (6) పరీక్షా సెంటర్ లలో బాలురు 887, బాలికలు 722 మొత్తం 1609 మంది విద్యార్థులకు గాను బాలురు 784, బాలికలు 645 మొత్తం 1429 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష పర్యవేక్షణలో సాంకేతిక విద్యాశాఖ జిల్లా కో ఆర్డినేటర్ డి. శోభారాణి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి.రాజు, ప్రత్యేక పరిశీలకులుగా ఎం.చంద్ర ప్రకాష్ ( సాంకేతిక విద్యా శాఖ),ఎం.శ్రీరాములు(విద్యా శాఖ), యు. నర్సయ్య (రెవెన్యూ శాఖ ), యాకుబ్ రెడ్డి ( పోలీస్ శాఖ) పాల్గొన్నారు.

# మానవతా రాయ్ వ్యాఖ్యలు హేయనీయం

## ఖండించిన కేయూ బీఆర్ఎస్వీ శాఖ



**వరంగల్ వాయిస్, కేయూ క్యాంపస్ :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓటమి పాలవుతున్నారని అర్థమయ్యి సంబంధం లేని అంశాన్ని యూనివర్సిటీలకు అంటగడుతూ కాంగ్రెస్ నేత మానవతా రాయ్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై చేసిన అవాస్తవ వ్యాఖ్యలను ఎండగడుతూ కాకతీయ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో క్యాంపస్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా. పాలమకుల కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్, బీఆర్ఎస్వీ క్యాంపస్ ఇంచార్జి జెట్టి రాజేందర్లు పాల్గొని మానవతా రాయ్ హేయనీయమైన చర్యలను తమ మాటల రూపంలో కొట్టి పారేశారు. అమావాస్యకు, పున్నమికి కనపడే ఈ సోకాల్డ్ నాయకుడు తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు యూనివర్సిటీలను వాడుకోవడం చాలా దుర్మార్గమని మండిపడ్డారు. యూనివర్సిటీ విద్యార్థులను రెచ్చగొట్టాలని చూస్తే విద్యార్థులు నమ్మే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా తెలిపారు. కేటీఆర్ ఎక్కడ కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను, అందులో చదివిన విద్యార్థులను తక్కువ చేసి మాట్లాడలేదని, రాకేష్ రెడ్డి, తీన్మార్ మల్లన్నల మధ్య వ్యత్యాసాన్ని పట్టభద్రులకు తెలిపే క్రమంలో బిట్స్ పిలానీ, పల్లి బఠాణీ అనే మాటలు వాడడం జరిగిందన్నారు. ఉన్నత విద్యావంతుడు, యువ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి చేతిలో తీన్మార్ మల్లన్న తప్పక పరాజయం పాలుకాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కందికొండ తిరుపతి, కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్ కుమార్, కొమురం సిద్దు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ, ఓయూ ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదివిన పట్టభద్రులను పల్లి బఠానీలతో పోల్చినందున ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ వెంటనే పట్టభద్రులకు క్షమాపణ చెప్పాలని శుక్రవారం కేయూ మొదటి గేటు వద్ద నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మేడారపు సుధాకర్, తాళ్లపల్లి నరేష్ గౌడ్ లు మాట్లాడుతూ ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలో చదివిన పట్టభద్రులంతా ప్రపంచ మేధావులుగా ఐఏఎస్, ఐపీఎస్ లుగా, కానిస్టేబుల్ నుంచి డీఎస్పీల వరకు, ప్రభుత్వ ఉపాధ్యాయుల నుంచి విశ్వవిద్యాలయ ఆచార్యుల వరకు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తూ ప్రజాసేవ చేస్తుంటే కేటీఆర్ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మేధావుల చదువును కించపరచడం క్షమించరాని నేరమని ఆయన మండిపడ్డారు. కేటీఆర్ తండ్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కూడా ఓయూలో పట్టభద్రుడు అన్న సంగతి మర్చిపోయి మాట్లాడటం వారి అవివేకమని విమర్శించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ధర్మ సింగ్, మాజీ లోక్ సభ స్పీకర్ శివరాజ్ పాటిల్, మాజీ గవర్నర్ వి ఎస్ రమాదేవి, మాజీ కేంద్రమంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి వంటి ఉత్తమ రాజకీయ నేతలను, హైకోర్టు సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను అందించినటువంటి ప్రభుత్వ యూనివర్సిటీలను పల్లి బఠానీలతో పోల్చటం కేటీఆర్ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం అన్నారు. బిట్స్ పిలానీలో చదివిన వాళ్లు వ్యాపారస్తులు అవుతారే కానీ ప్రజా సేవకులు కాలేరని వారు పేర్కొన్నారు. వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బిట్స్ పిలానీలో చదివిన రాకేష్ రెడ్డి ని ఓడించి ఓయూ, కేయూ లో చదివిన పట్టబద్రుడు తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి కేటీఆర్ కు బుద్ధి చెప్పాలని డాక్టర్ మేడారపు సుధాకర్, తాళ్లపల్లి నరేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నాయకులు మేడిపల్లి ప్రవీణ్, పోలిపాక అనిల్, మాచర్ల అఖిల్, రాజ్ కుమార్ కోడం సాయిరాం, జోగు కృష్ణ, అరుణ్ కుమార్, మహేందర్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను పెంచాలి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచేందుకు కృషి చేయాలని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్ లో జిల్లా ఆసుపత్రి గైనకాలజిస్ట్, తెలంగాణా వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రాం అధికారులతో జరిగిన సమన్వయ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి మహబూబాబాద్ జిల్లా లో సాధారణ ప్రసవాలను పెంచి మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రం లో ఉన్నత స్థానంలో ఉంచాలని పిలుపునిచ్చారు. జిల్లా ఆసుపత్రుల సమన్వయ కర్త డాక్టర్ వెంకట్ రాములు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలోని సిబ్బంది మహిళ గర్భం ధరించినప్పటి నుంచి ప్రసవం జరిగే వరకు సాధారణ ప్రసవాల కోసం అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని ఆయన తెలిపారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ జనరల్ హాస్పిటల్ కు వచ్చిన గర్భిణీ స్త్రీలకు కౌన్సిలింగ్ ఇచ్చి నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేస్తున్నామని, ఇక ముందు కూడా తమ వంతు కృషిచేసి సాధారణ ప్రసవాలను పెంచేందుకు తోడ్పాటున అందిస్తామని తెలిపారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను తీసుకువచ్చే ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సమన్వయ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ వెంకట్ రాములు, గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, గార్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ చింతా రమేష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ అంబరీష, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ మురళీధర్, ప్రభుత్వ ఆసుపత్రికి గైనకాలజిస్టులు డాక్టర్ శ్రీవిద్య అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ దీప్తి, డాక్టర్ కరుణాకర్ అసోసియేట్ ప్రొఫెసర్ పీడియాట్రిక్స్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 31న వస్తున్న గంగం గణేశా !

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'గం..గం..గణేశా' . ఫన్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని హై-లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ సినిమాతో డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మూవీ సెన్సార్ కంప్లీట్ చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్‌ను అందించారు. ఓవైపు కామెడీతో పాటు రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ప్రగతి శ్రీవాస్తవ, ఎన్ సారిక ఈ చిత్రంలో కథానాయికలుగా నటిస్తుండగా.. ఇమ్మాన్యుయేల్, వెన్నెల కిషోర్, రాజ్ అర్జున్, సత్యం రాజేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.








## ప్రతిసారి.. ఇదే మొదటిసారిగా అనిపిస్తుంది

### కృతిసనన్ పదేళ్ల సినీ ప్రయాణం



బాలీవుడ్‌లో తన తొలి సినిమా విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా నటి కృతి సనన్ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. బాలీవుడ్ చిత్రంతో 'హీరో పంటీ'తో కృతీ హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత బీటౌన్‌లో వరుస సినిమాలు చేస్తున్నారు. తన పదేళ్ల కెరీర్‌ను గుర్తు చేసుకుంటూ పోస్ట్ పెట్టారు. హిందీ పరిశ్రమకు వచ్చి 10 ఏళ్లు గడిచాయంటే నమ్మలేకపోతున్నా. నిన్ననే మొదటిసారి సెట్‌లోకి అడుగుపెట్టానేమో అనిపిస్తుంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. మంచి స్నేహితులను, మరిచిపోలేని జ్ఞాపకాలు సొంతం చేసుకున్నా. నా ప్రయాణంలో భాగమై నన్ను ఆదరించిన అందరికీ, నన్ను నమ్మి ప్రోత్సహించిన దర్శకనిర్మాతలకు ఫ్యాన్స్ కు కృతజ్ఞతలు. పెద్ద కలలు కనాలి. వాటిని నిజం చేసుకునేందుకు కృషి చేయాలి. నేనూ అదే చేశాను. నా ప్రయాణంలో మరెన్నో అద్భుతాలు చూడాలనుకుంటున్నా అని రాశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన పాత్రల గురించి కృతి మాట్లాడుతూ సవాల్‌తో కూడిన పాత్రలంటే తనకు ఇష్టమని అన్నారు. రోజూ కొత్తగా ప్రయత్నించే అవకాశమున్న ఇండస్ట్రీలో ఉన్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. సినీ పరిశ్రమలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవాలని.. ఇక్కడికి రావాలి, కలలు కనేవారికి స్ఫూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కృతి 'దో పత్తీ'తో బిజీగా ఉన్నారు. 'బ్లూ బటర్ ఫ్లై ఫిలిమ్స్' పతాకంపై ఆమె నిర్మించనున్న తొలి చిత్రమిది.



## సింగం అగెయిన్



రోహిత్ శెట్టి కాప్ యూనివర్స్ సినిమాలకు బాక్సాఫీస్ వద్ద సూపర్ క్రేజ్ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇదే ఫ్రాంచైజీలో వస్తున్న తాజా చిత్రం సింగం అగెయిన్. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కశ్మీర్‌లో కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్ సందర్భంగా కశ్మీర్‌లో సహస్ర సీమా బల్ జవాన్లతో అజయ్ దేవ్‌గన్, రోహిత్ శెట్టి టీం దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా సింగం మరోసారి ఆన్‌డ్యూటీలో అంటూ.. అజయ్ దేవ్‌గన్ షూటింగ్ లొకేషన్‌లో దిగిన స్టిల్ ఒకటి నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. బాజీరావు సింహం.. ఎస్ఎస్‌పీ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ జమ్మూ / కశ్మీర్ పోలీస్..జీతిని త్వరలో వస్తుందని రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ట్వీట్ చేసింది. సింగం అగెయిన్ మరో బ్లాక్ బస్టర్‌గా రికార్డులు క్రియేట్ చేయడం పక్కా అని అజయ్ దేవ్‌గన్ తాజా లుక్ చెప్పకనే చెబుతోంది.

## చిరు విశ్వంభరలోకి ఆషికా రంగనాథ్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం విశ్వంభర సోషియో ఫాంటసీ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రానికి బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నండూరి కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో భామ విశ్వంభర టీంతో జాయిన్ అయింది. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్. మెగాస్టార్ చిరంజీవి విశ్వంభర టీంతో ఆషికా రంగనాథ్ ప్రయాణం మొదలుపెట్టబోతుంది. బ్లాక్ బస్టర్ ఎక్స్‌పీరియన్స్ కోసం సిద్దంగా ఉండండి.. అంటూ ఆషికా రంగనాథ్‌కు స్వాగతం పలుకుతూ షేర్ చేసిన లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఏడాది నా సామి రంగ చిత్రంలో నాగార్జునకు జోడీగా మెరిసింది ఆషికా రంగనాథ్. మరి ఈ భామ విశ్వంభరలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. తాజా అప్‌డేట్‌తో మెగాస్టార్ జెట్ స్పీడులో సినిమా పూర్తి చేసేలా ఉన్నాడని ఫుల్ ఖుషీ అవుతున్నారు చిరంజీవి అభిమానులు, మూవీ లవర్స్. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఆర్ఆర్ఆర్ ఫేం లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, సంగీతం అందిస్తున్నారు.







- గడ్డం కేశవమూర్తి



# రాకెట్.. రాకేశ్ రెడ్డి

## గెలుపు దిశగా అడుగులు

**పట్టభద్రుల ఆత్మ గౌరవం పెంచుతా**

**బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి**

**గులాబీ దండు కట్టిన పట్టభద్రులు**

**విద్యావంతుడిని మండలికి పంపండి**

**జోరుగా కేటీఆర్ ప్రచారం**

**ఇప్పటికే రాకేశ్ రెడ్డికి పలువురి మద్దతు**

తెలంగాణలో నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక గెలుపును బీఆర్ఎస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తమ సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలనే కసితో బీఆర్ఎస్ అధిష్ఠానం తమ వ్యూహాలకు పదునుపెడుతోంది. మే 27న నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి బరిలో నిలవగా.. ఆయన తరపున ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పోలింగ్ దగ్గర పడటంతో ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచింది. నల్గొండ- వరంగల్- ఖమ్మం పట్టభద్రుల నియోజకర్గంలోని 34 అసెంబ్లీ సెగ్మెంట్లలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డి విస్తృతంగా పర్యటించి పట్టభద్రులను తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించేందుకు శ్రమిస్తున్నారు. చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నను ఓడిస్తానంటున్నారు. ప్రజల జీవితాలను చీకటి మయం చేసిన కాంగ్రెస్ పార్టీని బొంద పెడతానని చెబుతున్నారు. అనేక సార్లు జైలు జీవితం అనుభవించిన తీన్మార్ మల్లన్నను చట్టసభకు పంపొద్దని కోరుతున్నారు. అడ్డగోలుగా అక్రమాలకు పాల్పడిన కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి ఖాయమని ఆయన స్పష్టం చేశారు.

### సమస్యలపై పోరాడుతా..

తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రుల ఆత్మ గౌరవం పెంచేలా పనిచేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి హామీ ఇస్తున్నారు. ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చాను. నిరుద్యోగ, ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ సమస్యలపై పోరాడుతానని రాకేశ్ రెడ్డి చెబుతున్నారు. తను గెలిచాక వచ్చే గౌరవ వేతనంలో ప్రతి పైసా గ్రంథాలయాల అభివృద్ధికి, నిరుద్యోగుల అవసరాలకు వినియోగిస్తానని అంటున్నారు. చీటర్, దగాకోరు, బూతులను మాట్లాడే వారిని చట్టసభకుల పంపవద్దని పట్టభద్రులను రాకేష్ రెడ్డి కోరుతున్నారు.

### పలువురి మద్దతు..

రాకేష్ రెడ్డికి ఏపీ నేత, జై భారత్ పార్టీ అధ్యక్షుడు, మాజీ జేడీ లక్ష్మి నారాయణ తన మద్దతు తెలిపారు. ఈ మేరకు ఆయన వీడియో విడుదల చేశారు. విద్యావంతుడు, మేధావి, పలు సమస్యలపై అవగాహన కలిగిని రాకేశ్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి పంపిస్తే విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై గళమెత్తుతారని పట్టభద్రులను కోరారు. అలాగే బిట్స్ పిలానీలో తన సీనియర్ అయిన రెడ్ బస్ సీఈఓ ఫణీంద్ర సామ కూడా రాకేశ్ రెడ్డికి తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఉమ్మడి నల్గొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తన మిత్రుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి పోటీ చేస్తున్నాడని.. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి.. బిట్స్ పిలానీ లాంటి సంస్థల్లో చదివి రాకేశ్ రెడ్డి గోల్డ్ మెడల్ సంపాదించాడని ఆయన వివరించారు. అమెరికా లాంటి దేశాల్లో లక్షల జీతం వదులుకొని.. సమాజ సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చాడని తెలిపారు. ప్రపంచాన్ని గడగడలాడించిన కోరోన సమయంలో బాధితులకు చేయూతనించారని, అలాగే వరదల సమయంలో, యువతకు ఉద్యోగాల కల్పన కోసం పోరాటంలో తన వంతు కృషి చేశాడని చెప్పుకొచ్చారు. ఇలా చాలా మంది మేధావులు తమ మద్దతును రాకేశ్ రెడ్డికి తెలుపుతున్నారు. ఆయన కూడా మూడు జిల్లాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు.























# మార్నింగ్ వాక్‌లో మల్లన్న

**వాకర్లను కలుస్తూ ప్రచారం చేసిన తీన్మార్**

**మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ నేతలు**





**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. వాకర్లను కలుస్తూ ప్రచారం నిర్వహించారు. భద్రకాళి ట్యాంక్ బండ్ వాకర్స్ తో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ నవీన్ రాజు, భద్రకాళి ట్యాంక్ బండ్ అధ్యక్షుడు మర్రి రవీందర్, మీసాల ప్రకాష్, కత్తెరసాల వేణుగోపాల్, రంజిత్ పటేల్, వాకర్సు పాల్గొన్నారు. వివిధ ప్రచార కార్యక్రమాల్లో తీన్మార్ మల్లన్నను తెలంగాణ రాష్ట్ర పోపా అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోపా మద్దతును తీన్మార్ మల్లన్న కొరారు. కాగా తీన్మార్ మల్లన్న గెలుపునకు పద్మశాలి మేధావులు కృషి చేయాలని శామంతుల శ్రీనివాస్ పిలుపిచ్చారు. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ–మురళీధర్ రావు ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓ సిటీ మైదనంలో మార్నింగ్ వాక్ చేస్తున్న పట్టభద్రులను తీన్మార్ మల్లన్న కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సుస్మిత గార్డెన్ యజమాని ఎల్.శ్రీనివాస్ అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో పాటు క్రికెట్ క్రీడాకారులను ఆయనకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ అధ్యక్షుడు జన్ను వివేక్, 19 వ డివిజన్ అధ్యక్షులు దాసరి రాజేష్, మాజీ కార్పొరేటర్ అంబి సాంబారాజు, వరంగల్ బులియన్, డైమండ్ మర్చంట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తోట హరీష్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉమ్మడి ఉపాధ్యక్షులు అర్బన్ రజక సంఘం నగర ఉపాధ్యక్షులు బసవరాజ్ సాంబయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నిజాయితీకి మారుపేరు ప్రేమేందర్ రెడ్డి

**ఎమ్మెల్సీగా మండలికి పంపితే మనకు గౌరవం**

**పట్టభద్రులు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**పార్లమెంట్ బోర్డ్ సభ్యుడు డాక్టర్ కోవా లక్ష్మన్**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నీతి, నిజాయితీలకు మారుపేరైన గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించి మండలికి పంపితే మనకు గౌరవమని పార్లమెంట్ బోర్డ్ సభ్యుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కోవా లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని దేశాయిపేట కేఆర్ గార్డెన్ లో వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశానికి కె.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రేమేందర్ రెడ్డి నమ్ముకున్న సిద్ధాంతాలకు కట్టుబడి గత 40 సంవత్సరాలుగా పార్టీకి సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రేమేందర్ రెడ్డిని గెలిపిస్తే కేంద్రం ప్రభుత్వం సహకారంతో నిరుద్యోగ సమస్యలపై శాసన మండలిలో గళమెత్తుతాడన్నారు. అధికార పార్టీ పదవీ వ్యామోహంతో జరుగుతున్న ఈ ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ కు చెంపపెట్టులా ఉండాలంటే పట్టభద్రులంతా ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజల గొంతుకను వినిపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ ఇన్చార్జి మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్ రావు, వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ, ఎన్నికల ఇంచార్జి కామారెడ్డి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, లోక్ సభ అభ్యర్థి అరూరి రమేష్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జి పీఎల్ శ్రీనివాస్, జి.కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు టి.రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, పార్లమెంట్ కో కన్వీనర్ అల్లం నాగరాజు, కార్పొరేటర్లు గందె కల్పన, చాడ స్వాతి, భాకం హరిశంకర్, ఎరుకల రఘునారెడ్డి, కనుకుంట్ల రంజిత్, గడల కుమార్, సుమన్ కత్రి, బైరి శ్యామ్, గోక వెంకట్, కూచన క్రాంతి, మార్టిన్ లూథర్, జిల్లా పదాధికారులు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్

**సీపీ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న జరుగనున్న నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఎన్నికల నిర్వహించే రోజున ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు, ర్యాలీలపై నిషేధం ఉంటుందన్నారు. ఎన్నికల వేళ పోలింగ్ కేంద్రాల వద్ద గుమిగూడరాదని, పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల ఆవలనే ఇతరులు ఉండాలని, ఓటర్లు తప్ప ఎవ్వరు లోపలికి రాకూడదని ఆయన సూచించారు. ప్రజలు ఇట్టి విషయంపై దృష్టి సారించి పోలీసులకు సహకరించాలన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఘనంగా అన్నమయ్య జయంతి ఉత్సవాలు

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** పాతకాలపు నాటి రోజులు మళ్లీ రావాలని, ఆనాటి కలలు పూర్వరూపం దాల్చాలని వరంగల్ లోని సుప్రసిద్ధ భద్రకాళి దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో అన్నమయ్య సాహితీ కళా వికాస పరిషత్ వ్యవస్థాపకులు అభిషేక ఆధ్వర్యంలో శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు పలు రాష్ట్రాల నుంచి వందలాది మంది నృత్య కళాకారులు హాజరై అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. ముప్పవరపు వెంకట సింహాచలం శాస్త్రి అన్నమయ్య హరికథ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, అభిషేక్ సాహిత్యం ఆకట్టుకుంది. నృత్య కళాకారురాలు డాక్టర్ ఏకవీర సిరి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్య బృందం చేసిన అదివో అల్లదివో సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు మాట్లాడుతూ చదువుతోపాటు ఈ తరం పిల్లలకు సంగీతం, సాహిత్యం, ఇతర కలలపై ఆసక్తి పెంచాలని, ఆ బాధ్యత పేరెంట్స్ నిర్వర్తించాలని సూచించారు. సంగీతం, సాహిత్యానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భవిష్యత్ లో ఈ రంగం మరింత అభివృద్ధి చెందాలని అభిలషించారు. అలాగే మాజీ ప్రధాని నరసింహారావు కలలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన వారికి మనం ఎంతో రుణపడి ఉన్నామని, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంగీత విద్వాంసులు తిరుపతయ్య, లక్ష్మణ చారి, శంకర్ ఆదిత్య, కృష్ణవేణి, పద్మజా, రాజు, భాస్కర్, స్వప్న, షణ్ముఖ, నాట్య గురువులు డాక్టర్ ఏకవీర, సంధ్యా పవన్, ముత్యాల పరమేశ్వర్, రుద్రవేణు, శ్రావణి, గంప శైలజ, అరుణ, రాజ్ కుమార్ వందలాది మంది కళాకారులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**వరంగల్ వాయిస్, నర్సంపేట/ ఖానాపూర్:** ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సంపేట డివిజన్ లోని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఖానాపూర్ ఐనయ్యపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లలో పీఏసీఎస్, ఎఫ్ పీఓ, ఐకేపీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు సమీపిస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా, కాంటాల్లో ఆలస్యం జరగొద్దని, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. స్థానిక రైతులతో, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో ఆమె మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఎఫ్ ఎస్ రేవంత్ చంద్ర, డీఆర్ డీఓ కౌసల్యాదేవి, జిల్లా పౌర సరఫరాల అధికారి శివప్రసాద్ రెడ్డి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com